



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 పేజీలు : 10



# రేషన్ డీలర్ల ఖాళీలను వెంటనే భర్తీ చేయండి

జిల్లాలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల భర్తీ కోసం వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని బీసీ పొలిటికల్ జేపీసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ కారణాలతో అనేకమంది రేషన్ డీలర్లు లేరని, మరి కొంతమంది 6ఎ కేసులపై సస్పెన్షన్లో ఉన్నారన్నారు. రేషన్ షాపులు ఎవరి పేరుపై ఉంటున్నాయో వారే అందుబాటులో ఉంటూ ప్రజలకు నిత్యావసర సరుకులు అందించాలని, అలాకాకుండా లైసెన్స్ తమ పేరుపై పెట్టుకొని ఇతరులతో రేషన్ షాపులను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు పంపిణీ చేస్తున్న సరుకులను అందించాల్సిన బాధ్యతలో ఉండాల్సిన వారు తప్పుడు మార్గంలో ఉంటున్నారని, అలాంటి వారిపై దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాంటి వారి స్థానంలో కొత్తవారిని నియమించాలని ప్రజా పంపిణీ వ్యవస్థను సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అందాల్సిన సరుకుల విషయంలో ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా జరగాలన్నది బీసీ పొలిటికల్ జేపీసీ ఉద్దేశమని, రేషన్ డీలర్లకు బీసీ పొలిటికల్ జేపీసీ వ్యతిరేకం కాదని,

# ధాన్యం కొనుగోలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలి



జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్ళకి సంబంధించి అక్టోబర్ మొదటి వారంలోగా కొనుగోలు ప్రారంభించేవిధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.

# యువత యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా పని చేయాలి



డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్,స్థానిక ఎమ్మెల్యే చిట్టెంపర్ణిక రెడ్డి



నేటి యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి భావితరాలకు బంగారు బాటలు వేసేందుకు యాంటీ డ్రగ్స్ సోల్జర్స్ గా పనిచేయాలని మరియు నారాయణపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా గా మార్చేందుకు మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి లు తెలిపారు.గురువారం ఉదయం డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం విద్యార్థి సేన ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో విద్యార్థులతో విద్యార్థి మహా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్, స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల మెరుగైన వైద్యానికి భరోసా...

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...



**కల్వకుర్తి సెప్టెంబర్ 18 ( ప్రజా జ్యోతి):** సీఎం రిలీఫ్ ఫండ్ పేదల మెరుగైన వైద్యానికి ఎంతో భరోసానిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా కల్వకుర్తి మండల పరిధిలోని గుండూర్ గ్రామానికి చెందిన శ్యాంసుందర్ గౌడ్ కు మంజూరైన 60,000/- వేల రూపాయల చెక్కును గురువారం కల్వకుర్తి పట్టణంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యపరంగా ఆపదలో ఉన్న ప్రతిఒక్కరికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్, నాయకులు హరీష్ రెడ్డి, అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

# దసరా నవరాత్రి ఉత్సవాలకు రావాలని ముఖ్యమంత్రికు ఆహ్వానం...



**కల్వకుర్తి సెప్టెంబర్ 18( ప్రజా జ్యోతి):** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి మాత దేవస్థానంలో 37 ఏండ్లుగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు అంగరంగ వైభవోపేతంగా దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది నిర్వహించబోయే దసరా నవరాత్రి ఉత్సవాలకు రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డిను గురువారం హైదరాబాద్ నగరంలోని ఆయన నివాసంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ వాసవి దేవస్థానం ఫౌండర్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు,ల ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం అందించి ఉత్సవాలకు రావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో దసరా నవరాత్రుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గండే రవి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వాస శేఖర్, సభ్యులు ముత్యాలు, పాపిశెట్టి శ్రీనివాసులు, ప్రవీణ్, వేణు, వీరేష్, వెంకటేష్, తదితరులు ఉన్నారు..

# కలెక్టర్ పై ఎంపీ ఆగ్రహం

**అదిలాబాద్ :** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ శ్రీహర్షపై ఫైర్ అయ్యారు. కలెక్టర్ వైఖరిపై అసహనం వ్యక్తం చేశారు. రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి, ఎయిర్ పోర్ట్ వివరాలు అడిగితే లేవు అనే నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడం, సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే స్పందించకపోవడం మెసేజ్‌లు చేసిన రిప్లై ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభోత్సవం వేళ ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రధాన మంత్రి మాతృవందన పథకం కింద ప్రసూతి ప్రయోజనాలను మహిళలకు వివరించారు. మహిళలు ఈ కార్యక్రమన్నీ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు బాగుంటేనే కుటుంబం బాగుంటుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది ఆసుపత్రికి అంబులెన్స్ అవసరం ఉందని ఎంపీని కోరారు. దీంతో తప్పకుండా ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా అంబులెన్స్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తర్వాత పక్కనే కొత్తగా నిర్మిస్తున్న ప్రధాన ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. బిల్డింగ్ పనులు ఎలా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలోనే ప్రజా సమస్యలపై సమాచారం అందిస్తే ఎందుకు స్పందించడం లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను ఎంపీ ప్రశ్నించారు. రామగుండం ఎయిర్ పోర్ట్, ఈఎస్ఐ ఆస్పత్రి వివరాలు అడిగితే ఎందుకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఎంపీ హోదాలోనే వివరాలు అడిగితే ఇవ్వలేదంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రజల ద్వారా ప్రజల కోసం ఎన్నికైన తాను ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాసేవ చేసేందుకే ఎంపీగా ఉన్నానని కలెక్టర్ పై మండిపడ్డారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలనేది రిక్వెస్ట్ కాదని కలెక్టర్ గా మీ బాధ్యత అని గుర్తుకు చేశారు. ఎవరైనా ఎంపీ చెప్పిన పనులకు చేయొద్దని నిబంధనలు ఏమైనా పెట్టారా అని కలెక్టర్ ను ప్రశ్నించారు. దీంతో కలెక్టర్ కోయ శ్రీహర్ష కి ఏమి సమాధానం ఇవ్వాలో నోటి నుంచి మాట రాలేదు. వెంటనే అక్కడి నుంచి వెనుతిరిగి వెళ్ళిపోయారు.

## పేదల పెన్నిధి-ముఖ్యమంత్రి సహాయ నిధి....

కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ...



**వెల్దండ( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 18:** వెల్దండ మండలం, పెద్దాపూర్ సూసుగండ్ల విజేందర్ రెడ్డి కి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారం తో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 26,500 రూపాయల చెక్కును కల్వకుర్తి వ్యవసాయం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమం లో గుర్రటి లక్ష్మారెడ్డి, దెంది సుధాకర్ రెడ్డి, నెంట శీను, మాద్గుల వెంకటయ్య, కాటిక రాములు, బండి కృష్ణయ్య, తక్కలపల్లి కృష్ణయ్య, కొప్పు కృష్ణయ్య, కొప్పు బాలయ్య, వెంకటయ్య, లింగయ్య, ధన్వంతరి, హరిలాల్ నాయక్, సుధాకర్, తిరుపతి నాయక్, రమేష్, వెంకటేష్, అనిల్, ప్రవీణ్ నాయక్, శ్రీను, ప్రశాంత్, అరుణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మీర్ పేటలో షూ షాప్‌లో ఘోర అగ్ని ప్రమాదం.. లక్షల్లో నష్టం

**హైదరాబాద్ :** హైదరాబాద్ మీర్ పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని జిల్లెల్లగూడ మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీశ్రీ ఫుట్‌వేర్ దుకాణంలో గురువారం తెల్లవారుజామున ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. స్వాగత్ గ్రాండ్ బిల్డింగ్ సెల్లర్‌లో ఉన్న ఈ షాప్‌లో షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. సుమారు రూ. 25 లక్షల విలువైన ఆస్తి నష్టం జరిగిందని అంచనా వేస్తున్నారు. ఉదయం 4:30 గంటల సమయంలో దుకాణం నుంచి మంటలు, పొగలు కనిపించడం స్థానికులు గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. స్థానికు సమాచారం అందుకున్న వెంటనే మీర్ పేట పోలీస్, ఫైర్‌సర్వీస్ సిబ్బంది రెండు అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకుని దాదాపు రెండు గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చాయని షాపు యజమాని శ్రీనివాస్ చెప్పారు. అగ్నిమాపక అధికారి రామచంద్రరావు మాట్లాడుతూ..."దుకాణంలో మండే స్వభావం ఉన్న పదార్థాలు అధికంగా ఉండటంతో మంటలు అదుపు చేయడంలో ఆలస్యమైంది. దుర్ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేదు" అని తెలిపారు.

## రిసెప్షన్ ఖర్చుతో రైతులకు ఉచిత యూరియా

**హైదరాబాద్ :** మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కుమారుడి వివాహం ఈ మధ్య జరిగింది. వివాహాన్ని సింపుల్‌గా చేసుకున్న ఎమ్మెల్యే పెళ్లి విందును మాత్రం గ్రాండ్‌గా ఇవ్వాలని నిర్ణయించారు. కానీ తన నియోజకవర్గంలో రైతులు పడుతున్న ఇబ్బందులు చూసి కీలక నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఆయన వైరల్‌గా మారారు. ఎమ్మెల్యే కుమారుడి విందుకు అయ్యే ఖర్చును రైతులకు అందజేస్తే ఎలా ఉంటుందని ఆలోచించారు. ప్రస్తుతం ప్రతి ప్రాంతంలో యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగని ఆయనే యూరియా కొని రైతులకు ఇస్తే రాజకీయంగా విమర్శలు ఎదుర్కొనే అవకాశం ఉంది. అందుకే ఆయన ఆ డబ్బులు ప్రభుత్వానికి ఇవ్వాలని భావించారు. అనుకున్నట్టుగానే బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్యమంత్రిని కలిశారు. తన మనసులో మాట చెప్పారు. తన కుమారుడు ప్రసన్నను, కోడలు వెన్నెలతో వెళ్లి ముఖ్యమంత్రికి చెక్ అందజేశారు. విందు కోసం రెడీ చేసుకున్న రెండు కోట్ల రూపాయలను రేవంత్ రెడ్డికి ఇచ్చారు.

# యువత యాంటీ డ్రగ్ సోల్జర్స్ గా పని చేయాలి.




డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి:జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్,స్థానిక ఎమ్మెల్యే చిట్టెంపర్ణిక రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి సెప్టెంబర్18:**నేటి యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి భావితరాలకు బంగారు బాటలు వేసేందుకు యాంటీ డ్రగ్స్ సోల్జర్స్ గా పనిచేయాలని మరియు నారాయణపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా గా మార్చేందుకు మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్ స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి లు తెలిపారు.గురువారం ఉదయం డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం విద్యార్థి సేన ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో విద్యార్థులతో విద్యార్థి మహా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్, స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడితే మీ భవిష్యత్తు అంధకారం అవుతుందని, ఈ అలవాటు వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాదు కుటుంబం, సమాజం మొత్తాన్ని దెబ్బతీస్తుందని యువత భవిష్యత్తు కోసం అందరం కలిసికట్టుగా పోరాడాలని పోలీస్ విభాగం మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టడంలో కఠిన చర్యలు తీసుకుంటుందని, తల్లిదండ్రుల తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిలో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఎవరైనా డ్రగ్స్ బారిన పడిన, రవాణా చేస్తున్న, అమ్మిన అట్టి వ్యక్తుల సమాచారం లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి లేదా 1908 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. డ్రగ్స్ గంజాయి వంటి వాటికి దూరంగా ఉండి నారాయణపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా గా మార్చేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఎస్పీ కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ పై కఠినంగా పనిచేస్తుందని, చట్టపరమైన చర్యలతో పాటు ప్రజల్లో చైతన్యం కలిగించడమే ముఖ్య లక్ష్యం అని,ఇలాంటి విద్యార్థి ర్యాలీలు సమాజంలో మార్పు తీసుకొస్తాయని పేర్కొన్నారు. గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఇది కేవలం ఆరోగ్యాన్ని మాత్రమే కాదు మీ కుటుంబాన్ని మీ కలలను కూడా నాశనం చేస్తుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కొరకు అందరు పాటుపడాలని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ డ్రగ్స్ ఫ్రీ అవగాహన కోసం విద్యార్థులు డ్రగ్స్ మానుకోవడం పై రూపొందించిన పోస్టర్లు ప్లకార్డులు నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ శివ శంకర్,ఎక్సైజ్ సీఐ ఎస్ఐ రాముడు,ఎక్సైజ్ ఎస్ఐలు స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థి సేన ఆర్గనైజేషన్ వారు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి:

డిఎస్పీ ఎన్ లింగయ్య



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి సెప్టెంబర్18:**గురువారం రోజు జిల్లా నారాయణపేట,కోస్గి సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులకు డిఎస్పీ ఎన్ లింగయ్య డీఎస్పీ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరిగే నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని అధికారులకు తెలిపారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి సిఐ,ఎస్ఐలను అడిగి తెలుసుకొని ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలి. కేసుల్లో శిక్షల శాతం పెంచాలి. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. అక్రమ ఇసుక రవాణా,గంజాయి, గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలి. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని,ప్రతిరోజు కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు.లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలి,పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చు కోవాలి చాలెంజిగా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ సమావేశంలో సిఐ సైదులు, బాలరాజు,విజయ్ కుమార్,స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

## దాసరి బీసన్నకు న్యాయం చేయాలి

డాక్టర్ ప్రేమ్ కుమార్



**అలంపూర్ డివిజన్(ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 18:** డాక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. దాసరి బిసన్న మహీంద్రా షో రూమ్ నుండి గూడ్స్ వెహికిల్ తీసుకున్న దాసరి బీసన్న వాహనం తీసుకున్న రోజు నుండి వాహనంలో లోపం ఉందని గమనించి షో రూమ్ వాళ్ళకు వెళ్ళిరూ జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రానికిచెందిన దాసరి బిసన్న మహేంద్ర షో రూమ్ నుండి జనవరిలో కొత్త వెహికల్ కొనడం జరిగింది ఉన్నప్పటినుండి స్టీరింగ్ ఒకటే సారి లాగడంతో పలుమార్లు మహేంద్ర షో రూమ్ యాజమాన్యానికి సమాచారం అందించిన పట్టించు కోలేదు. వాహనం కింద పడి తను వికలాంగుడిగా మారాడని అందుకు మహీంద్రా షో రూమ్ యాజమాన్యం నష్టపరిహారం చెల్లించాలని గత ఎనిమిది రోజులుగా షో రూమ్ ముందు నిరసన వ్యక్తం చేస్తున్నపట్టించి కోకుండా ఉన్నారని పేదవాడు మరియు మహీంద్రా వాహనం నడుపుతూ వికలాంగుడైన దాసరి బీసన్న ను ఆదుకోవాల్సిన బాధ్యత మహీంద్రా షో రూమ్ పై ఉందని ఆయన కు నష్టపరిహారం చెల్లించాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా దాసరి బీసన్న చేస్తున్న దీక్షకు మద్దతు తెలిపి సంఘీభావం తెలిపిన డాక్టర్ ప్రేమ్ కుమార్.

## బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో చిత్రలేఖన వ్యాసరచన పోటీలు



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):** వనపర్తి పట్టణంలో గురువారం భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవాపక్షం-2025 లో భాగంగా ఎస్వీఎంఆర్ డిగ్రీ కళాశాలలో వికాసిత్ భారత్, ఆపరేషన్ సింధూర్, ఆత్మనిర్బార్ అంశాలపై చిత్రలేఖన, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను నిర్వహించ దానికి కారణం యువతకి ఆత్మనిర్బర్ భారత్, వికసిత్ భారత్, ఆపరేషన్ సిందూర్ గురించి తెలియాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించటం జరిగిందని మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వారణాసి కల్పన తెలిపారు. ఈ పోటీలలో విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిత్రలేఖనంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి శ్రావణి తన్మయ, రెండవ బహుమతి సాజీన్, మూడవ బహుమతి కావేరి, మౌనిషలకు బహుమతులను కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా సేవాపక్షం ఇన్చార్జి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వారణాసి కల్పన మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ బీజేపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ బిజెపి జిల్లా కార్యదర్శి సరోజ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల ఖాళీలను వెంటనే భర్తీ చేయండి

**- ప్రజా పంపిణీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలి**

**- అదనపు కలెక్టరుకు బీసీ పొలిటికల్ జెఏసి వినతి**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):** జిల్లాలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల భర్తీ కోసం వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ కారణాలతో అనేకమంది రేషన్ డీలర్లు లేరని, మరి కొంతమంది 6ఎ కేసులపై సస్పెన్షన్లో ఉన్నారన్నారు. రేషన్ షాపులు ఎవరి పేరుపై ఉంటున్నాయో వారే అందుబాటులో ఉంటూ ప్రజలకు నిత్యావసర సరుకులు అందించాలని, అలాకాకుండా లైసెన్స్ తమ పేరుపై పెట్టుకొని ఇతరులతో రేషన్ షాపులను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు పంపిణీ చేస్తున్న సరుకులను అందించాల్సిన బాధ్యతలో ఉండాల్సిన వారు తప్పుడు మార్గంలో ఉంటున్నారని, అలాంటి వారిపై దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాంటి వారి స్థానంలో కొత్తవారిని నియమించాలని ప్రజా పంపిణీ వ్యవస్థను సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అందాల్సిన సరుకుల విషయంలో ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా జరగాలన్నది బీసీ పొలిటికల్ జేఏసీ ఉద్దేశమని, రేషన్ డీలర్లకు బీసీ పొలిటికల్ జేఏసీ వ్యతిరేకం కాదని, గతంలో రేషన్ డీలర్లకు వేతనాలు పెంచాలని బీసీ పొలిటికల్ జేఏసీ పోరాటం చేసిందని గుర్తు చేశారు. తక్షణమే రేషన్ డీలర్లలో ఉన్న అవకతవకలను సరిచేసి, తప్పుడు మార్గంలో ఉన్న వారిపై చర్యలు తీసుకొని, ప్రజా పంపిణీ వ్యవస్థలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ తరఫున ఆయన అధికారులను కోరారు. అదనపు కలెక్టర్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించారని రాచాల తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, నాగరాజు, యశ్వంత్, రాములు, రంగన్న, నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు పరచాలి



**-డి.హెచ్.పి.ఎస్ అధ్యక్షులు కొమ్ము భరత్**

**నాగర్ కర్నూల్ (టౌన్) : సెప్టెంబర్ 18ప్రజా జ్యోతి** రాష్ట్రవ్యాప్తంగా దళితులపైన దాడులు హత్యలు అత్యాచారాలు పెరిగి పోతున్నాయని హత్యల పేరుమీద కులాంతర వివాహం చేసుకున్న వారిపై హత్యలకు పాల్పడుతున్నారని పోరాడి సాధించుకున్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పగడ్బందీగా అమలు పరచాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ డిమాండ్ చేశారు.గురువారం తాడూరు మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ అవమానాలకు, దాడులకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని, అందులోని లోపాల కారణంగా పాలకవర్గాలు ఆచట్టాన్ని బలహీనపరుస్తున్నారని, హత్యల జరుగుతున్న పట్టించుకునే పరిస్థితిలేదన్నారు. కర్మ ,దురదృష్టం,అదృష్టం పదాలను దళితులు విడనాడి వారి హక్కుల సాధన కోసం ప్రభుత్వ అధికారులను గట్టిగా నిలదీయాల్సిన అవసరం ఉన్నదన్నారు.జిల్లాలో రోజుకో మూలన దళితుల పైదాడులు కొనసాగుతున్నా పోలీస్ యంత్రాంగం మాత్రం కేసులను నమోదు చేయకుండా రాజీలు కుదిరిస్తున్నటువంటి పరిస్థితి ఉందని అన్నారు. దళితులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, భూమిలేని ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇవ్వాలని,గత ప్రభుత్వం దళిత బంధు పేరుమీద వారి అనుయాయులకు 10 లక్షలు ఒక్కో ఇంటికి కట్టబెట్టిందని,ఈ ప్రభుత్వం చేవెళ్ల దళిత డిక్లరేషన్ ప్రకటించింది కానీ నేటికీ అమలుపరిచే పరిస్థితి లేదు అంబేద్కర్ అభయ హస్తం పేరుమీద నిరుపేద దళిత కుటుంబాలకు 12 లక్షలు చెల్లిస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్నా పథకానికి సంబంధించిన విధివిధానాలు రూపొందించలేదని,ఏ ఒక్కరికి ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. గత ప్రభుత్వం పదేళ్లుగా ఎస్సీకార్పొరేషన్ ద్వారా రుణాలు ఏ ఒక్కరికి ఇవ్వకుండా పెండింగ్లో పెట్టిందని అనేక వేల రూపాయలు ఖర్చులు పెట్టి వారు సర్టిఫికెట్ల కోసం నానా ప్రయాసలుపడి తెచ్చి అధికారుల చేతికి ఇస్తే వాటిని పక్కన పడేశారని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కోళ్ల శివ,గూట విజయ్,కొత్తపల్లి శివప్రసాద్,బాల వెంకటయ్య ,కృష్ణయ్య, రాముడు, రామచంద్రయ్య, లక్ష్మయ్య, గురువయ్య, వెంకటయ్య గౌడ్,అర్జున్, భీమయ్య, రాఘవులు, రామాంజనేయులు, నాగయ్య, నరసింహ పాల్గొన్నారు.

# యూరియా కోసం తప్పని తిప్పలు..

**రోజుల తరబడి గంటల కొద్ది ఎదురుచూపులు..**



**దేవరకద్ర సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో రైతన్నలు గురువారము యూరియా కోసం నాన్న తంటాలు పడుతున్నారు. ఒక బస్తా యూరియా కోసము ప్రతిరోజు రైతులకు తప్పని తిప్పలు ఎదురవుతున్నాయి. సొసైటీ కేంద్రాల వద్ద రోజుల తరబడి గంటలకొద్దీ ఎదురుచూపులు చూడవలసి వస్తుంది. యూరియా కోసము ఎన్నిసార్లు ధర్నాలు రాస్తారోకోలు చేసినా కూడా యూరియా కొరత మాత్రం ఇంకా తీయడం లేదు. గతంలో ఎన్నడలేని విధంగా ఈసారి యూరియా కొరత చాలా తీవ్రంగా ఉన్నదని టోకన్లో తీసుకున్న కూడా రైతులకు సక్రమంగా యూరియా చేసుకుంటే అందడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వము అధికారులు చొరవ తీసుకొని యూరియా సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని రైతులు కోరుతున్నారు.

# కొప్పునూర్ హాస్టల్లో ప్రపంచ నీటి పర్యవేక్షక దినోత్సవం

**.. వెల్ఫేర్ ఆఫీసర్ బర్త్డే సంబరాలు**

**-హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా కేక్ తినిపిస్తున్న కొప్పునూర్ గ్రామ మాజీ సర్పంచ్ కౌసల్య రెడ్డి మరియు గ్రామస్తులు.**



**చిన్నంబావి.మండలం సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు ఎస్సీ బాలుర హాస్టల్లో గురువారం ప్రపంచ నీటి పర్యవేక్షక దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి విద్యార్థులకు సూచిస్తూ“నీరు లేక జీవం లేదు. ప్రతి చుక్కను ఆదా చేయాలి. ఈరోజు మనం నీటిని వృథా చేస్తే రాబోయే తరాలు తీవ్ర ఇబ్బందులు పడతాయి” అని పిలుపునిచ్చారు.అలాగే ఈనెల 21 నుంచి అక్టోబర్ 3 వరకు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన దసరా సెలవులను విద్యార్థులు వృథా చేయకుండా చదువులో ముందుకు సాగాలని ఆయన హితవు పలికారు.ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కొప్పునూరు మాజీ సర్పంచ్ కౌసల్య రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, గ్రామస్థులు, విద్యార్థులు, వర్కర్స్ సమక్షంలో జరిగాయి. రవీందర్ రెడ్డికి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తనకు తెలియకుండానే పుట్టినరోజును ఘనంగా జరిపినందుకు అందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనకు శుభాకాంక్షలు తెలిపిన సోదరులు, సోదరీమణులకూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కౌసల్య రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, గ్రామ ప్రజలు, విద్యార్థులు, వర్కర్స్ నరేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):** జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్ళకి సంబంధించి అక్టోబర్ మొదటి వారంలోగా కొనుగోలు ప్రారంభించేవిధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్ళకి సంబంధించి అక్టోబర్ మొదటి వారంలోగా కొనుగోలు ప్రారంభించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు ఇప్పటినుంచే అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఐకేపీ, మెప్మా, పాక్స్ తరపున ఏర్పాటు చేయబోయే కేంద్రాలపై నివేదిక ఇవ్వాలన్నారు. సన్న రకం వరి ధాన్యానికి దొడ్డు రకం వరి ధాన్యానికి కొనుగోళ్లకు వేర్వేరుగా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టెంటు, తాగునీరు సహా గన్ని బ్యాగులు, బరువు కొలిచే యంత్రాలు, తేమ శాతం కొలిచే క్యాలిపర్స్, క్లీనర్లు, టార్పాలిన్ కవర్లు అన్ని కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఉండేవిధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. టార్పాలిన్లు, బరువు కొలిచే యంత్రాలు, ఇతర పరికరాలు అదనంగా అవసరం ఉంటే ఇండెంట్ ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. పీపీసీ కేంద్రాల ఇన్చార్జిలకు, ఏఈఓ లకు, కంప్యూటర్ ఆపరేటర్, మిల్లర్లకు, ట్రాన్స్పోర్టర్లకు, హార్వెస్టర్లకు సమావేశాన్ని ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి శిక్షణ ఇవ్వాలన్నారు. సన్న రకం దొడ్డు రకం కలిపి నాలుగు లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉన్నట్లు తెలిపారు. హార్వెస్టింగ్ మొదలయ్యేనాటికి వరి ధాన్యం కొనుగోలు చేసే విధంగా అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, పౌరసరఫరాల డిఎం జగన్మోహన్, డి ఆర్ డి ఓ ఉమాదేవి, డీవీవో ఆంజనేయులు గౌడ్, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, డి సి ఓ రాణి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి...




## సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు...

### జీపీ కార్మికులతో కలిసి ఆర్డీఓకు వినతిపత్రం అందజేత...

**కల్వకుర్తి సెప్టెంబర్ 18( ప్రజా జ్యోతి):** ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి డివిజన్ పరిధిలోని వివిధ మండలాల గ్రామపంచాయతి కార్మికులతో కలిసి సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు కల్వకుర్తి పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు కార్మికులతో కలిసి ఆర్డీఓ జనార్దన్ రెడ్డికు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం రెండు నెలల నుండి ఐదు నెలల వరకు వేతనాలు చెల్లించకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బోనాలు వినాయక చవితి దసరా ఉత్సవాలు వరుసగా పండుగలు వస్తున్నప్పటికీ గ్రామపంచాయతీ కార్మికులకు పని భారం పెరిగింది తప్ప కడుపునిండా తిండి తినలేని పరిస్థితి నెలకొన్నదని ప్రైవేటు వ్యక్తుల ద్వారా వడ్డీలకు అప్పులు తెచ్చి కుటుంబాలు పోషించుకోవలసిన పరిస్థితి ఏర్పడదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల జీతాలను ప్రభుత్వం వెంటనే చెల్లించి జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు,ఇన్సూరెన్స్,ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. పండుగల సందర్భంగా పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగి కార్మికులు మరణిస్తే ప్రభుత్వం వారి కుటుంబాలకు 20 లక్షల రూపాయల నష్టపరిహారంతో పాటు మరణించిన కార్మికులకు దహన సంస్కారాల కోసం ప్రస్తుతం ఇస్తున్న 10,000/- కాకుండా 20,000/- వేల రూపాయలు ఇచ్చి కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి,గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ కల్వకుర్తి మండల అధ్యక్షుడు శంకర్,ఉరుకొండ మండల అధ్యక్షుడు పరశు రాములు, చారగొండ మండల అధ్యక్షుడు గెలువయ్య,సభ్యులు కృష్ణమ్మ, హుస్సేన్,లక్ష్మమ్మ,శాంతమ్మ, అలివేలు,ఆంజనేయులు, కృష్ణయ్య,జంగయ్య, మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై.. ప్రత్యేక దృష్టి సారించాలి

సర్కిల్ ఆఫీస్ ను ఆకస్మిక తన ఖీ చేసిన అచ్చంపేటడీఎస్పీ పల్లె శ్రీనివాస్



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి కోర్టులో 60 రోజుల్లో చార్జిషీట్ దాఖలు చేయాలని డీఎస్పీ పల్లె శ్రీనివాస్ అన్నారు. గురువారం వార్షిక తనఖీ లో భాగంగా సర్కిల్ ఆఫీస్ అచ్చంపేటను తనఖీ చేశారు. నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసుల గురించి సిఐ,ఎస్ఐలను క్షుణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ పల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలి ఏ ఏ అంశాలు క్రోడీకరించాలి తదితర అంశాలపై డీఎస్పీ వివరించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అంతకుముందు వార్షికోత్సవ తనఖీ లో భాగంగా వచ్చిన డిఎస్పి కి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్సై విజయభాస్కర్, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు

# శరన్నవరాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రిక విడుదల



**నాగర్ కర్నూల్ (టౌన్) : సెప్టెంబర్ 18ప్రజా జ్యోతి** వాసవి దేవి 55వ, శరన్న వరాత్రోత్సవ ఆహ్వాన పత్రికను గురువారం జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రధాన పూజారి పాండురంగ శర్మచే ప్రత్యేక పూజల నిర్వహించి ఉత్సవకమిటీ అధ్యక్షుడు మాచిపెద్ది శివకుమార్, శ్రీసాయి సాయి బాలాజీ సిండికేట్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సభ్యుల చేతుల మీదుగా ఆహ్వాన పత్రికను విడుదల చేశారు.కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్యులు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గద్వాల జిల్లా ఫోటో,వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ఎన్నికలు ఏకగ్రీవం



**గద్వాల సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల 15న ప్రకటించగా 16 వ తేదీ నుండి17వ,తేదీ వరకు నామినేషన్ల నిర్ణీత గడువు ముగిసే వరకు కేవలం ఒక్క శేఖర్ ప్యానల్ మాత్రమే నామినేషన్ వేయడంతో ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం శేఖర్ ప్యానెల్ ని విజేతలుగా ధ్రువీకరిస్తూ పూర్తి నివేదికను రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కె హుస్సేన్ కి పంపడం జరిగిందని,ఈ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి పూర్తి నివేదికను పరిశీలించిన అనంతరం ఎన్నికల కమిటీ సభ్యులు ఎం నరసింహయ్య శెట్టిని మరియు ఆర్మే రామకృష్ణ ని ఫోన్లో సంప్రదించి వారి నివేదిక ఆధారంగా జిల్లా అధ్యక్షులుగా ఎస్.ఎస్.శేఖర్, ప్రధాన కార్యదర్శిగా మునిస్వామి ,కోశాధికారిగా వెంకట్ రాములుని విజేతలుగా ఆమోదం తెలుపుతున్నట్లుగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కే హుస్సేన్ తెలిపారు.

# క్రీడలతోనే విద్యార్థుల శారీరక,మానసిక ఎదుగుదల

-డిఇఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ (టౌన్) సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి** విద్యార్థులు జీవితంలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోడానికి,ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ఉపయోగకరమని జిల్లా విద్యాధికారి ఏ. రమేష్ కుమార్ అన్నారు.గురువారం తాడూర్ మండల స్థాయి పాఠశాలల క్రీడల ఎన్నికలను నిర్వహించారు.మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులను అండర్ 14,అండర్ 17 విభాగాలలో బాల బాలికలకు కబడ్డీ, ఖో-ఖో, మరియు వాలీబాల్ క్రీడలకు జిల్లా స్థాయిలో పాల్గొనబోయే క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది.ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు పాఠశాల స్థాయి క్రీడలను ప్రోత్సహించడానికి, ప్రాధాన్యత ఇస్తుందన్నారు.వ్యాయామ ఉపాధ్యాయులు చదువుతోపాటు ఆటలను సమానంగా చూస్తూ శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని, ఆరోగ్య పరిరక్షణకు వ్యాయామం తప్పనిసరిగా చేయాలని,విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణిస్తే మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండి జీవితంలో ఉన్నతశిఖరాలకు చేరుకుంటారని, చదువుతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోనేందుకు ప్రాముఖ్యత ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు త్యాగరాజు గౌడ్,స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రమేష్,అనిల్ కుమార్,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు.

# గద్వాల ఎమ్మెల్యే పై ఫిర్యాదు చేసిన గ్రంథాలయ చైర్మన్, మార్కెట్ యార్డ్ చైర్మన్

-ఎమ్మెల్యే పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 18:** గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పై జిల్లా ఎస్పీ,కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప,గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా పాల దినోత్సవంన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తమ ముఖ్య అనుచరులను మాత్రమే స్టేజిపై ఆహ్వానించి కూర్చోబెటి అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డెప్పను,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులను కూర్చోబెట్టకపోవడంతో ప్రోటోకాల్ రగడ మొదలైంది.ఈ క్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో మాకు ప్రోటోకాల్ ఉందా లేదా అని కలెక్టర్ గారి ని అడుగుతుంటే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దురుసు ప్రవర్తనతో దొడ్డప్ప,శ్రీనివాసులను అసభ్య పదజాలంతో మాట్లాడి అలంపూర్ ప్రజల మనోభావాలను దెబ్బతీయడంతో. గురువారం రోజు అలంపూర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో గద్వాల ఎమ్మెల్యే పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు కి,జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ కి ఫిర్యాదు చేసిన అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు.

## కేటీఆర్ ఏ మాపిల్లల భవిష్యత్తును నాశనం చేసింది

-గత ప్రభుత్వంలో సీట్లను కోట్లకు కోట్లకు అమ్ముకునేది మీరే

-3 కోట్లు పెట్టి సీట్లు కొనుక్కునే దానికంటే మూడు కోట్లు పెట్టి మంచి వ్యాపారం చేసుకునే వారం కదా డబ్బులు ఉంటే

-కేటీఆర్ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలంటున్న గ్రూప్ -1 విద్యార్థుల తల్లిదండ్రులు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 18:**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రూప్-1విద్యార్థులపై అసత్య ప్రచారాలు చేస్తున్న కేటీఆర్ ఖబర్దార్ అంటూన గ్రూపు -1 విద్యార్థుల తల్లిదండ్రులు గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నోసార్లు ఎగ్జామ్ లను రద్దు చేసింది మీ ప్రభుత్వంలోనే మీరే మళ్లీ ఇప్పుడు అధికారం పోయిందని కాంగ్రెస్ వాళ్ళు గ్రూప్ - 1విద్యార్థులతో 3 కోట్లు తీసుకొని సీట్లు ఇస్తున్నారని విషము చిమ్ముతున్నారు.ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేయడంలో బిఆర్ఎస్ నాయకులకు మాత్రమే తగును 3కోట్ల రూపాయలు ఇచ్చి సీట్లు కొనుక్కునే దానికంటే అదే మూడు కోట్లు పెట్టి మంచిగా వ్యాపారం చేసుకొని సంతోషంగా కుటుంబంతో ఉండేవారము కదా ఆ 3 కోట్లు లేకనే కష్టపడి చెమటోర్చి పొలాలను అమ్ముకొని బంగారంను అమ్ముకొని మాపిల్లలను చదివిస్తుంటే మీరు గద్వాలలో 13వతారీకు కేటీఆర్ గద్వాల గర్జన సభలో మాట్లాడుతూ తప్పుడు విషప్రచారం చేస్తున్నారు.మీ రాజకీయాల కోసం మా పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దని గ్రూప్ -1విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఇంతకుముందు మీ ప్రభుత్వంలో మాపిల్లల భవిష్యత్తు నాశనం చేసింది చాలక మల్ల విష ప్రచారం చేస్తున్న కేటీఆర్. మా పిల్లలు కష్టపడి చదివి ర్యాంకులు సాధిస్తే ర్యాంకులు సాధించలేనటువంటి విద్యార్థులను నీతో పెట్టుకుని ఈ విధంగా విష ప్రచారం చేయడం ఎంతవరకు కరెక్ట్.నీవు సరైనటువంటి నాయకుడవైతే దమ్ముంటే కరెక్ట్ గా రుజువు చూపించాలి లేకపోతే మేమన్న మా పిల్లలు కష్టపడి ఏవిధంగా చదివినారో ప్రతీది మేము చూపిస్తాం.నీవు కరెక్ట్ ప్రూఫ్ చూపిస్తే మంచిది లేకపోతే తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలి మీరు మీ ప్రభుత్వంలో జాబులు ఇవ్వలేకనే మాపిల్లల భవిష్యత్తును గతంలో ఎన్నో సార్లు నాశనం చేసినారు.ఈప్రభుత్వంలోనైనా మాపిల్లల భవిష్యత్తు మారుతుంది అనుకుంటున్నా సమయంలో తప్పుడు ప్రచారాలు చేస్తూ పైశాచిక ఆనందం చెందుతున్నావు నీవు మాట్లాడే ప్రతి మాట అది ఎంతవరకు కరెక్ట్ అనేది ఆలోచన చేసుకో. మీరు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతూ మీకున్నటువంటి గౌరవం మర్యాదలు పోగొట్టుకోవద్దు అని గ్రూప్-1విద్యార్థుల తల్లిదండ్రులు హెచ్చరిస్తూ మాట్లాడుతున్నారు.కేటీఆర్ జాగ్రత్తగా లేకపోతే మీపార్టీ పూర్తిగా నాశనం అయిపోతాదని తెలిపారు.

## మండల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అండర్ 14 అండర్ 17 వాలీబాల్ టోర్నీ



**దామరగిద్ద సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అండర్14 అండర్17 వాలీబాల్ టోర్నీ నిర్వహించారు. . ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ రాజు సింగిల్ విండో చైర్మన్ పుట్టి ఈదప్ప పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సురేష్ శంభులింగం మల్లికార్జున్ కనకప్ప జ్యోతి పిడి బాలరాజ్ వేణుగోపాల్ శశిధర్ రెడ్డి టోర్నీ పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని టోర్నీని ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ రాజు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దారుఢ్యం పెంపొందు తుందని క్రీడాకారులకు సూచించారు. టోర్నీలో మండల పరిధిలోని ఆయా గ్రామాల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం టోర్నలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అండర్ 14 17 వాలీబాల్ బాలికలు బాలురా విభాగంలో ప్రథమ బహుమతులు దామరగిద్ద ఉన్నత పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకోగా అండర్ 14 బాలికల విభాగంలో విఠలాపూర్ పాఠశాల విద్యార్థులు రెండో బహుమతి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో దామరగిద్ద కానుకుర్తి విఠలాపూర్ మొగులమడ్కా కంసాన్ పల్లి తదితర గ్రామాల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లను అప్పగింత:

ఎస్సై నందికర్



**మల్దకల్ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి డివిజన్):**పోయిన సెల్ ఫోన్లను వెతికి పట్టుకున్న ఎస్సై నందికర్ గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ల్లో బాధితులకు అప్పగించారు. ఎస్సై నందికర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని చిన్న తండా గ్రామానికి చెందిన శంకర్ నాయక్,శేషం పల్లి గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు గ్రామానికి చెందిన చిన్న తిమ్మయ్య సెల్ ఫోన్లు పోయిందని సెప్టెంబర్ 5న మల్దకల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.వెంటనే సెల్ ఫోన్ పోగొట్టుకున్న ప్రాంతం వివరాలతో బాధితుల పేరు, చిరునామా,గుర్తింపు పత్రం, ఓటిపి కోసం ఫోన్ నెంబర్ ను ఫిర్యాదులో పొందుపరచాలని సూచించారు.ఆయా వివరాలతో పోర్టల్ లో నమోదు చేసిన అనంతరం పోగొట్టుకున్న ఫోన్ పనిచేయకుండా బ్లాక్ చేసి, ఎవరు వినియోగిస్తున్నారో గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.ఐ ఎం ఈ ఐ (ఇంటర్నేషనల్ మొబైల్ ఎక్విప్ మెంట్ ఐడెంటిటి) నంబర్ సహాయంతో సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని బాధితులకు తిరిగి అప్పగించినట్లు ఎస్సై నందికర్ తెలిపారు.

# ప్రమాద బాధితులకు నాణ్యమైన వైద్య సేవలు అందించండి

**108 అంబులెన్స్ ల ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి**

**108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ**

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 18.** మహబూబ్ నగర్ జిల్లా జీవీకే ఈఎంఆర్ఐ గండీడ్ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ ను ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి బుధవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ తనిఖీ లో అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాలు వాటి పనితీరు మందులు రికార్డులను పరిశీలించారు. ఏదైనా పరికరాలు పని చేయకపోతే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అంబులెన్స్ లో ఉండేటట్లు సరిచూసుకోవాలని ఆయన అన్నారు. కేసు వచ్చిన తక్షణమే 108 అంబులెన్సులు సంబంధిత ప్రదేశానికి చేరుకొని క్షతగాత్రులను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని ఆయన తెలిపారు.



అంబులెన్స్ సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని నాణ్యమైన వైద్యాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ జానమ్మ పైలట్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# అందుల పై ఎవరు చిన్నచూపు చూడకూడదు

**వారి ఆత్మ గౌరవాన్ని కాపాడడానికి న్యాయ సేవ సంస్థ ముందుంటుంది**

**న్యాయ సేవ సంస్థ అధికారి జిల్లా ఇన్చార్జి డి. ఇందిరా**

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 18.** మహబూబ్ నగర్ న్యాయ సేవ అధికార సంస్థ ఇంచార్జి జిల్లా కార్యదర్శి డి.ఇందిరా ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల కళాశాలలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అంధుల గౌరవాన్ని కాపాడుటకు కొరకు వారికి సంబందించిన చట్టాలు హక్కులు ఉన్నాయని వాటి గురించి తెలియజేశారు. సమాజంలో చూపు లేని వారి పట్ల చిన్న చూపు వద్దు అని వారికి చేయుతను ఇస్తే అన్ని రంగాలలో వారు కూడా ప్రయోజకులుగా ఉంటారు అని అన్నారు. టీచర్స్ అంధుల విద్యార్థులకు ప్రత్యేక విద్యను శిక్షణను ఇస్తూ వారి పట్ల శ్రద్ధ వహించాలి అని వారిని అన్ని రంగాలలో విజయం సాధించే విధంగా ప్రోత్సహించాలి అని తెలిపారు. ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులు చాలా అభివృద్ధి చెందుతున్నారు అని ఇంకా ఇతర స్కిల్ డేవెలప్మెంట్ ఆక్టివిటీస్ లో కూడా మంచి నైపుణ్యాన్ని కలిగి ఉండాలని తెలియచేసినారు మరియు దివ్యంగులకు ముఖ్యంగా మానసిక చెవిటి మూగ అంధత్వం ఉన్న దివ్యంగులకు వారి వారి పనులను వారే చేసుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. వారి హక్కులకు గాని, గౌరవానికి గాని ఎలాంటి సమస్యలు ఉన్నా వారి హక్కులను జిల్లా న్యాయ సేవా



అధికార సంస్థ కు దృష్టికి తిసుకువచ్చి నట్లయితే మీకు తగిన విధంగా ఉచిత న్యాయ సహాయ సహకారాలు అందిస్తామని అంధుల విద్యార్థులకు టీచర్స్ కు తెలియచేసినారు. చైల్డ్ మ్యారేజ్ ఆక్ట్ గురించి చైల్డ్ రైట్స్ గురించి లీగల్ సర్వీసెస్ ఆక్ట్ ఫోక్సో ఆక్ట్ గురించి మాట్లాడినారు ఇతర చట్టాలపై కూడా అవగాహన కల్పించినారు వారికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ అవగాహనా సదస్సులో ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ రాములు పార లీగల్ వాలంటీర్ . చంద్రశేఖర్ పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్ర్రాలలో పోషణ మాంసాహారాల పై అవగాహన సదస్సు

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 18.** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్. మండల పరిధిలో నెల 17 వ తేదీ నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాంసాహారాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది గురువారం నాడు అశిరెడ్డిపల్లీ గ్రామ అంగన్వాడీ కేంద్రం లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా శిశు సంక్షేమ అధికారి జరీనా బేగం హాజరై ఆమె మాట్లాడుతూ నూనె



చెక్కర ఉప్పు వాడకం తగ్గించేలా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలన్నారు జంక్ ఫుడ్ వల్ల ఊబకాయం వస్తుందని ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. గ్రామం లో ఉన్న అంగన్వాడీ సేవలు వినియోగించుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని అంగన్వాడీ కేంద్రం లో అందించే పౌష్టికాహారం అందరూ తీసుకోవాలని అన్నారు. సరైన ఆహారం తీసుకుంటే మంచి ఆరోగ్యం సాధ్యమని అన్నారు. అంగన్వాడీ కేంద్రం లో జరిగే ప్రీ స్కూల్ కార్యక్రమాల వల్ల పిల్లలు మంచి అలవాట్లు నేర్చుకుంటారు పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రం పునాది వంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రాధిక. సూపర్వైజర్ మల్లమ్మ. ఎంఈఓ జనార్ధన్. మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్. ఎంపీడీవో హరిచంద్ర రెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి. ఏఎన్ఎంలు. ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అదనపు కలెక్టర్ గాడి.మధుసూదన్ నాయక్



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 18 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** రెవెన్యూ అదనపు కలెక్టర్ గా డి.మధుసూదన్ నాయక్ కలెక్టర్ కార్యాలయం లో గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మహాత్మా గాంధీ రోడ్ హై స్కూల్( వన్ టౌన్) ను సందర్శించారు, విద్యార్థులు ఏ విధంగా ఎక్కువ మార్కులు సాదించాలి మొదలగు మెలకువలను విద్యార్థుల కు తెలియజేశారు. భూత్పూర్, జడ్చర్ల, మహబూబ్ నగర్ అర్బన్ మండలాలు తిరిగి ఓటర్ జాబితా సవరణ 2025 పరిశీలన చేయడం జరిగింది. కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖలు తిరిగి భవనం ఎక్కడైతే లీకేజి లు, మరమ్మతులకు అంచనాలు రూపొందించాలని రహదారులు, భవనాలు శాఖ ఏ ఈ ని ఆదేశించారు. అన్ని మండలాల తహసీల్దార్స్ తో 1.రెవెన్యూ సదస్సులు మరియు భూ భారతి దరఖాస్తులను, ఓటర్ జాబితా 2025 లో ఓటర్ గా నమోదు, మార్పులు చేర్పులు దరఖాస్తులు పరిష్కరించాలని తహసీల్దార్స్ ని ఆదేశించారు.

# బీజేపీ నాయకుల స్వచ్ఛభారత్

**-బెక్కెం, గ్రామంలో బీజేపీ మండల రాష్ట్రనాయకులు ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం**



**చిన్నంబావి. మండల సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం గ్రామంలో గురువారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు బొగ్గు.కురుమయ్య కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు.ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, ధారా సింగ్, నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జరగనున్న సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా ఇల్లు, గల్లీ, పాఠశాల, దేవాలయం, ఖాళీ స్థలాలు, బస్టాండ్లు వంటి ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పరిశుభ్రత లేకపోవడమే అనారోగ్యాలకు కారణమని, దోమలుఈగల నివారణకు ప్రతి పౌరుడు సహకరించాలని సూచించారు.స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ 2014లో ప్రారంభించారని, ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన పథకమని నాయకులు గుర్తుచేశారు. ప్రజలందరూ ఇందులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు గణేష్ రెడ్డి, గోపాల్ నాయుడు, సాయి ప్రణీత్,దాసరి నారాయణ, డి. వెంకటయ్య, గ్రామ నాయకులు డి.యన్. రాము, హరికాంత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.